క్లుప్తంగా

సబ్‌స్టేషన్ నిర్మాణానికి స్థల పరిశీలన



స్థలాన్ని పరిశీలిస్తున్న ట్రాన్స్‌కో ఈఈ శ్రీధర్, ఎంపీపీ నారాయణరెడ్డి

కూడేరు: మండలానికి నూతనంగా 132–33 కేవి విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరైన విషయం తెలిసిందే. ఈ సబ్ స్టేషన్‌ను సుమారు రూ.88 కోట్ల వ్యయంతో నిర్మించనున్నారు. మంగళవారం ట్రాన్స్‌కో ఈఈ శ్రీధర్ సబ్ స్టేషన్ ఏర్పాటుకు మండలంలోని చోళసముద్రం–కడదరకుంట, చోళసముద్రం–జయపురం, చోళసముద్రం–పి.నారాయణపురం గ్రామాల మధ్య స్థలాన్ని పరిశీలించారు. ఈఈ మాట్లాడుతూ అనువైన స్థలాన్ని ఎంపిక చేసి సబ్‌స్టేషన్ నిర్మాణపు పనులు ప్రారంభించేందుకు చర్యలు చేపడతామన్నారు.కార్యక్రమంలో ఎంపీపీ నారాయణరెడ్డి, తహసీల్దార్ శేషారెడ్డి, వీఆర్వో నరసయ్య, నాయకులు పెన్నోబులేసు, ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

గ్రామ దేవతలకు వెండి కిరీటాల వితరణ



వెండి కిరీటాలను అందజేస్తున్న దాత లేకిరెడ్డి పెద్ద తిప్పారెడ్డి

బెళుగుప్ప: బెళుగుప్ప గ్రామ దేవతలు మారెమ్మ, దేవమ్మ విగ్రహాలకు గ్రామానికి చెందిన లేకిరెడ్డి పెద్ద తిప్పారెడ్డి వెండి కిరీటాలను మంగళవారం వితరణ చేశారు. గ్రామంలోని దాత స్వగృహం నుంచి భజనలు చేస్తూ ఆలయానికి చేరుకుని తల్లి నాగమ్మ, భార్య రాధమ్మతో కలసి తండ్రి లేకిరెడ్డి నారాయణరెడ్డి, తమ్ముడు ఎల్‌సీ తిప్పారెడ్డి జ్ఞాపకార్థం ఆయన రూ.61,000 విలువ చేసే వెండి కిరీటాలను అర్చకులకు అందజేశారు. ఆలయంలో పూజలను నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

నైపుణ్యాలు పెంపొందించుకోవాలి



మాట్లాడుతున్న జిల్లా వృత్తి విద్యాధికారి వెంకటరమణనాయక్

ఉరవకొండ: విద్యార్థులు చదువుతో పాటు నైపుణ్యాలు పెంపొందించుకుంటే భవిష్యత్‌లో మంచి ఉద్యోగాలు సాధించే అవకాశం ఉంటుందని జిల్లా వృత్తి విద్యాధికారి వెంకటరమణనాయక్ అన్నారు. మంగళవారం ఉరవకొండ ప్రభుత్వ ఇంటర్ బాలుర, బాలికల కళాశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాలలో జరుగుతున్న త్రైమాసిక పరీక్షల తీరును పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మారుతున్న టెక్నాలజీను అందిపుచ్చుకుని ఆంగ్లంపై పట్టు సాధించాలన్నారు. అధ్యాపకులు కూడా విద్యార్థులకు అర్థమయ్యే సులభ పద్ధతిలో బోధించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మమత, సీనియర్ అధ్యాపకుడు ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు సిడిమాను ఉత్సవం

రాయదుర్గంటౌన్: పట్టణ పరిధిలోని పైతోట ఆంధ్ర, కర్ణాటక సరిహద్దులో వెలసిన గాలిమారెమ్మ ఉత్సవంలో భాగంగా బుధవారం సాయంత్రం సిడిమాను ఉత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఉత్సవానికి ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి హాజరవుతున్నట్లు కౌన్సిలర్ పైతోట సంజీవప్ప తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం గంగపూజ నిర్వహించి అమ్మవారికి పూజలు చేపట్టారు.

రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలి



రికార్డులు పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ లిఖిత, జీఎం సురేఖరాణి

వజ్రకరూరు: రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలని ఏడీసీసీ బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత సూచించారు. మంగళవారం మండలకేంద్రంలోని ఏడీసీసీ బ్యాంకును జీఎం సురేఖ రాణితో కలసి ఆమె ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ముందుగా బ్యాంకులోని రికార్డులను పరిశీలించారు.అనంతరం బ్యాంకులోని డిపాజిట్లు, గ్రూపు రుణాలు, రుణాల రికవరీ గురించి అడిగి తెలుసుకున్నారు. వారు మట్లాడుతూ బ్యాంకు అందిస్తున్న సేవలు, సదుపాయాలను ప్రజలకు వివరించాలని సూచించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు సుధీర్‌రెడ్డి, బ్యాంకు మేనేజర్ రాజేంద్రప్రసాద్, నోడల్ ఆఫీసర్ ప్రసాద్, సీఈఓ సూరి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వానికి అండగా నిలుద్దాం

- 'జగనన్న ఆరోగ్య సురక్ష' అద్భుతమైన కార్యక్రమం
- ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి



జగనన్న సురక్ష ఆరోగ్య క్యాంపులో వైద్య సేవలను పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి

రాయదుర్గంటౌన్/రాయదుర్గం రూరల్: అభివృద్ధి, సంక్షేమంతో అత్యుత్తమ పాలన అందజేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు అండగా నిలువాల్సిన అవసరం ఉందని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. పట్టణంలోని 13వ సచివాలయం పరిధిలోని 22,25 వార్డులకు అభ్యుదయ మున్సిపల్ పాఠశాలలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, వైఎస్సార్ సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, వైస్ చైర్మన్‌లు శ్రీనివాసయాదవ్, వలిబాషా, 22వ వార్డు కౌన్సిలర్ వన్నూరుస్వామి, 25వ వార్డు ఇన్‌చార్జ్ సునార్ ఇస్మాయిల్‌తో కలసి విప్ ప్రారంభించారు. అనంతరం స్పెషలిస్టు వైద్యుల పర్యవేక్షణలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. విప్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్షతో వైద్యరంగంలో అద్భుతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. వైద్యులు, సిబ్బంది, అధికారులను ఇంటి వద్దకే పంపి ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారన్నారు. విద్య, వైద్యానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు.

టీడీపీ దొంగలతో జాగ్రత్త

ఇచ్చిన హామీలతోపాటు ఇవ్వని హామీలను సైతం అమలు చేస్తూ మంచి చేస్తున్న సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని ప్రజల నుంచి దూరం చేసేందుకు టీడీపీ కుట్రలు, మోసాలు, కపటనాటకాలకు పాల్పడుతోందన్నారు. చంద్రబాబుకు ఐదేళ్ల అవకాశం ఇస్తే ప్రజలకు ఏం చేశాడో చెప్పుకునేందుకు ఒక్క పథకమైనా ఉందా అని ప్రశ్నించారు. అవినీతికి పాల్పడి బాబు జైలుకు పోతే సానుభూతి కోసం టీడీపీ డ్రామాలకు తెరతీసిందన్నారు. కార్యక్రమంలో ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఇల్లూరి శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ మేకల శ్రీనివాసులు, పట్టణ కన్వీనర్ అరవా శివప్ప, కౌన్సిలర్లు పెద్ద వన్నూరుస్వామి, పొరాళ్ల గోవిందరాజులు, డిష్ గోవిందు, షబ్బీర్, ఫక్రుద్దీన్, పైతోట సంజీవప్ప, శ్రీనివాసరెడ్డి, శారదమ్మ, వార్డు ఇన్‌చార్జ్ దివాకర్, తదితరులు పాల్గొన్నారు.

- రాయదుర్గం మండలంలోని వడ్రహొన్నూరు గ్రామంలో ఎంపీడీఓ కొండయ్య టీం ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరానికి విప్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి గౌని ఉపేంద్ర రెడ్డి, జెడ్పీటీసీ మల్లికార్జునతో కలిసి ఆయన వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం కొంతానపల్లి సర్పంచ్ విశ్వనాథ్ రెడ్డి, ఎంపీటీసీ అరుణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పేషెంట్లకు జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, 74 ఉడేగోళం పీఏసీఎస్ చైర్మ భీమన్న, రేకులకుంట శివారెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ మురహరి, వైద్యులు రాజేంద్ర ప్రసాద్, మాధవ్ మోహన్ కుమార్, ఎంఈఓ వెంకటరమేష్ , పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది, వైద్య బృందం, వలంటీర్లు , ఆశావర్కర్లు, ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ ఆరోగ్య భాగ్యం

రాయదుర్గం/గుమ్మఘట్ట/కణేకల్లు/ఉరవకొండ/బ్రహ్మసముద్రం: సంపూర్ణ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఎం. వన్నూర్‌స్వామి, జిల్లా ఉపాధ్యక్షుడు రాళ్ల తిమ్మారెడ్డి, సర్పంచ్ సుదర్శనరెడ్డి అన్నారు. డి హీరేహాళ్ మండలంలోని సోములాపురంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బాస్కర్‌బాబు, వైద్యులు శావణ్‌కుమార్ పాల్గొన్నారు. గుమ్మఘట్ట మండలంలోని 75 వీరాపురం గ్రామంలో నిర్వహించిన వైద్య శిబిరంలో ఎంపీడీఓ నరసింహమూర్తి, వైద్యులు రమేష్, బాలాజీనాయక్, రాంకిశోర్, ప్రతిభ, డీటీ రఘు, ఆర్ఐ చంద్ర, సీహెచ్ఓ మురళీధర్, సూపర్‌వైజర్ ఆదిబయమ్మ పాల్గొన్నారు. కణేకల్లు మండలంలోని 43ఉడేగోళం గ్రామంలో నిర్వహించిన ×జగనన్న ఆరోగ్య సురక్ష॰ హెల్త్ క్యాంపులో వైద్యులు చంద్రమనోహర్, విజయ్‌కుమార్‌నాయక్, షరీఫ్, పావని, మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు మారెంపల్లి మారెన్న, నాయకులు వేమన, గోపాల్, లాలుస్వామి, నాగిరెడ్డి పాల్గొన్నారు. అలాగే ఉరవకొండ మండలంలోని బూదగవి ప్రభుత్వ జెడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన జగనన్న సురక్ష వైద్య శిబిరంలో వైస్ ఎంపీపీ నరసింహులు, జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, పార్టీ పట్టణ కన్వీనర్ ఏసీ ఎర్రిస్వామి, ఎంపీడీఓ అమృతరాజ్, ఈఓఆర్‌డీ చంద్రమౌళి పాల్గొన్నారు. బ్రహ్మసముద్రం మండలంలోని భైరవానితిప్ప గ్రామంలో నిర్వహించిన వైద్య శిబిరంలో ఎంపీపీ చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్ శెట్టిగారి మంజునాథ, పార్టీ మండల కన్వీనర్ బసవరాజు, ఎంపీడీఓ దాసానాయక్ , తహసీల్దార్ బాలకిషన్, వైద్యులు రాజేష్, అబ్బాబ్, ఎంపీటీసీ నగేష్ , మాజీ ఎంపీటీసీ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.



మందుల వివరాలను వైద్య సిబ్బందితో అడిగి తెలుసుకుంటున్న ప్రభుత్వ విప్



గుమ్మఘట్ట మండలం 75వీరాపురం గ్రామంలో రోగులను పరీక్షిస్తున్న వైద్యులు



ఉరవకొండ మండలం బూదగవిలో వైద్య శిబిరాన్ని ప్రారంభించిన వైస్ ఎంపీపీ, జెడ్పీటీసీ



డీహీరేహాళ్ మండలం సోమలాపురంలో నిర్వహించిన వైద్య శిబిరంలో పాల్గొన్న వృద్ధులు

సమస్యల పరిష్కారమే లక్ష్యం



మాట్లాడుతున్న ఎంపీపీ లక్ష్మీదేవి

శెట్టూరు: సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సాధారణ సర్వసభ్య సమావేశం సాగింది. మంగళవారం మండల పరిషత్ కార్యాయంలో ఎంపీపీ లక్ష్మీదేవి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా ఇటీవల మృతిచెందిన ఏఎన్ఎం వన్నూరక్కకు ప్రజాప్రతినిధులు నివాళులర్పించారు. అనంతరం గత సమావేశంలో చర్చకు వచ్చిన అంశాలు చర్చించారు. వాటి పరిష్కారానికి తీసుకున్న చర్యలు వివరించారు. ఈ– క్రాప్ నమోదులో ఎదురైన సమస్యలు, రైతులకు కలిగిన ఇబ్బందులు ఎంపీటీసీలు సభ దృష్టికి తీసుకొచ్చారు. ప్రభుత్వం సరఫరా చేసిన ప్రత్యామ్నాయ విత్తనాలు రైతులు ఎలా ఉపయోగించుకొన్నారు అనే అంశంపై చర్చించారు. ప్రభుత్వం రెండు విడతలుగా మండలంలోని అన్ని పాఠశాలలో నాడు– నేడు పనులు చేపట్టిందన్నారు. హార్టికల్చర్‌లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు అధికారులు వివరించారు. ఇరిగేషన్ అధికారులు గ్రామాల్లో పర్యటించడంలేదని ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులను ప్రశ్నించారు. సభ దృష్టికి వచ్చిన సమస్యలు అధికారులు పరిష్కరించాలని ఎంపీపీ, జెడ్పీటీసీ మంజునాథ సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రఘురామరావు. తహసీల్దార్ ఫణికుమార్. వైస్ ఎంపీపీలు చెవులు కిష్టప్ప, ముత్యాలు, ఎంపీటీసీలు, సర్పంచులు, కోఆప్షన్ సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

మాజీ ఎమ్మెల్యేను కలసిన సీఐ

ఉరవకొండ: ఉరవకొండ రూరల్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన ప్రవీణ్‌కుమార్ మంగళవారం అనంతపురంలోని మాజీ ఎమ్మెల్యే విశ్వ స్వగృహానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విశ్వకు సీఐకు పూల మొక్కను అందజేశారు.

పంచాయతీకి రూ.2 లక్షల ఆదాయం

కంబదూరు: కంబదూరు గ్రామ పంచాయతీకి సంబంధించి అద్దె గదులు, వారపు సంత సుంకం వసూలుకు మంగళవారం సర్పంచ్ పద్మావతమ్మ, ఈఓఆర్డీ ఆంజనేయులు ఆధ్వర్యంలో వేలం నిర్వహించారు. ఏడాది కాలానికి జరిగిన వేలం ద్వారా పంచాయతీకి రూ.2 లక్షలు ఆదాయం వచ్చినట్లు పంచాయతీ కార్యదర్శి రాఘవేంద్ర తెలిపారు.

పౌష్టికాహారంపై అవగాహన సదస్సు

విడపనకల్లు: మండలంలోని గడేకల్ గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పేదరిక నిర్మూలన దినోత్సవంలో భాగంగా మంగళవారం అంగన్‌వాడీ సెంటర్‌లో గర్భిణులు, బాలింతలు, విద్యార్థులకు పౌష్టికాహారంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ సంపూర్ణ అక్షరాస్యతతోనే పేదరిక నిర్మూలన సాధ్యమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సుశీల, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఉమారాణి, వైఎస్సార్ సీపీ నాయకుడు కరణం భీమిరెడ్డి, అంగన్‌వాడీ సిబ్బంది, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

సేవలతోనే గుర్తింపు

గుమ్మఘట్ట: సేవలతోనే ఉద్యోగులకు మంచి గుర్తింపు లభిస్తుందని ఎంపీడీఓ నరసింహమూర్తి అన్నారు. ఇటీవల రాయదుర్గానికి బదిలీ అయిన టీఏ మల్లికార్జునను ఎంపీడీఓ కార్యాలయంలో రెవెన్యూ, ఉపాధి సిబ్బంది ఆయనను మంగళవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏపీఓ సురేష్, ఈసీ అంజన్‌కుమార్, ఏపీడీ సహాయకుడు దేవరాజ్, వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బీటీపీ గోవిందు, కేఎం రాజు, టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

'వైఎస్సార్ బీమా'తో ఆర్థిక భరోసా

రాయదుర్గంటౌన్: వైఎస్సార్ బీమా పథకంతో పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కలుగుతోందని మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప అన్నారు. మంగళవారం పట్టణంలోని 17వ వార్డులోని గుగ్గిరొట్టిలో అనారోగ్యంతో అబ్దుల్ మజీద్ మృతి చెందాడు. వైఎస్సార్‌బీమా కింద రూ.10 వేలు తక్షణ ఆర్థికసాయాన్ని కౌన్సిలర్ తాశ సాబిరాబీ, వార్డు ఇన్‌చార్జ్ బషీర్ అహ్మద్‌తో కలిసి చైర్‌పర్సన్ బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. మిగతా రూ.90 వేలు నామినీ ఖాతాకు త్వరలో జమ అవుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వలీబాషా, కౌన్సిలర్లు శారదాదేవి, పద్మజ, వార్డు ఇన్‌చార్జులు భీమనపల్లి దివాకర్, గోల్డ్ ఇస్మాయిల్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ నాయకుడి మృతి



చిరంజీవి (ఫైల్)

ఉరవకొండ: పట్టణంలోని డ్రైవర్స్ కాలనీలో నివాసముంటున్న వైఎస్సార్‌సీపీ యువజన విభాగం నాయకుడు చిరంజీవి(25) మంగళవారం అనారోగ్యంతో మృతి చెందాడు. పార్టీ యువజన విభాగం జోనల్ చైర్మన్ వై.ప్రణయ్‌రెడ్డి వెంట నడుస్తూ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవాడు. అతడు ముత్తూట్ ఫైనాన్స్‌లో పనిచేసేవాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే విశ్వ, వై.ప్రణయ్‌రెడ్డి తదితరులు మృతుడి కుటుంబానికి సానుభూతి తెలిపారు.

కర్ణాటక మద్యం పట్టివేత

బొమ్మనహాళ్: కర్ణాటకలోని బళ్లారి నుంచి అక్రమంగా రవాణా అవుతున్న మద్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బొమ్మనహాళ్ చెక్‌పోస్టు వద్ద ఎస్ఐ శివ ఆధ్వర్యంలో మంగళవారం తనిఖీ చేపట్టారు. అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యం 672 (90 ఎంఎల్) టెట్రా ప్యాకెట్లు బయటపడ్డాయి. వాటిని స్వాధీనం చేసుకుని, నిందితుడు లింగన్నపై కేసు నమోదు చేశారు. రవాణా చేస్తున్న కారును కూడా స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ తెలిపారు.

జేసీఎస్ మండల కన్వీనర్ మృతి



మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వ



పాటిల్ రాచన్నగౌడ్ (ఫైల్)

వజ్రకరూరు: మండలంలోని గూళ్యపాళ్యం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు, జేసీఎస్ మండలకన్వీనర్ పాటిల్ రాచన్నగౌడ్(45) మంగళవారం తెల్లవారుజామున అనంతపురంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్సపొందుతూ మృతిచెందాడు. గత ఆగస్టు 13న రోడ్డు ప్రమాదంలో ఆయన తలకు తీవ్ర గాయమైంది. కుటుంబ సభ్యులు అతడిని అనంతపురంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు.అతడికి భార్య రాజేశ్వరి, కుమారుడు, కుమార్తె ఉన్నారు. విషయం తెలుసుకున్న ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి, బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు సీపీ వీరన్న తదితరులు అనంతపురంలోని ఆస్పత్రికి చేరుకుని మృతదేహం వద్ద నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ మృతుడి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. కాగా గూళ్యపాళ్యంలో మంగళవారం సాయంత్రం నిర్వహించిన అంత్యక్రియల్లో జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ టి.రాజశేఖర్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్‌రెడ్డి, పార్టీ లీగల్ సెల్ అధ్యక్షుడు లాయర్ ఉమాపతి, పార్టీ మండల అధ్యక్షుడు సోమశేఖర్ రెడ్డి, రైతు విభాగం కార్యదర్శి వెంకటరెడ్డి, ఎంపీపీ రమావత్‌దేవి, సీనియర్ నాయకుడు ఉస్మాన్, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి



కూడేరు: మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే విశ్వ, పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా



బెళుగుప్ప: మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

- మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి, ఎంపీ రంగయ్య, జిల్లా అధ్యక్షుడు పైలా

కూడేరు/బెళుగుప్ప: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం సాధ్యమని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, ఎంపీ తలారి రంగయ్య, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య అన్నారు. 2024లో మళ్లీ రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలంటే జగన్ అధికారంలోకి రావాలన్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ నేతలు, కార్యకర్తలకు వారు సూచించారు. మంగళవారం కూడేరులో సచివాలయాల మండల కన్వీనర్ దేవేంద్ర అధ్యక్షతన జరిగిన వైఎస్సార్ సీపీ విస్తృతస్థాయి సమావేశంలో వారు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ సీఎం జగన్ సుపరిపాలన అందించి రాష్ట్ర వ్యాప్తంగా రూ.4.5 లక్షల కోట్లను సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు లబ్ధి చేకూర్చారన్నారు. కూడేరు మండలంలోని ప్రజలకు రూ.206 కోట్లు జమ చేశారన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపు కోసం పార్టీ నేతలు,కార్యకర్తలు, గృహసారథులు, సచివాలయాల కన్వీనర్లు, పార్టీ అనుబంధ కమిటీల సభ్యులందరూ సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. టీడీపీ పాలన, వైఎస్సార్ సీపీ పాలనలో జరిగిన అభివృద్ధి తేడాని ప్రజలకు వివరించాలని సూచించారు. ఎల్లో మీడియా, టీడీపీ నేతలు చేసే అసత్య ప్రచారాలను తిప్పుకొట్టాలన్నారు. అనంతరం పార్టీ మండల కమిటీ, అనుబంధ కమిటీ సభ్యులను ప్రకటించి, ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో టీటీడీ బోర్డు మెంబర్ అశ్వర్థనాయక్, బెస్త కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రమణ, బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు వీరన్న, ఎంపీపీ నారాయణరెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు అశ్వని, వైస్ ఎంపీపీలు దేవ, సుబ్బమ్మ, మండల కో ఆప్షన్ సభ్యుడు సర్దార్ వలి, పార్టీ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామచంద్రారెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

- బెళుగుప్ప మండల కేంద్రంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయం ఆవరణలో పార్టీ మండల అధ్యక్షులు మచ్చన్న, మండల జేసీఎస్ కన్వీనర్ అధ్యక్షతన నిర్వహించిన పార్టీ మండల విస్తృతస్థాయి సమావేశానికి పార్టీ బీసీసెల్ జిల్లా అధ్యక్షులు వీరన్నతో కలసి మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. తొలుతగా సభలో వజ్రకరూరు మండల జేసీఎస్ కన్వీనర్ రాచన్నగౌడ్ మృతిపై సంతాపం తెలిపారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ విజయమే లక్ష్యంగా రానున్న ఆరు నెలల పాటు పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. గత నాలుగున్నర సంవత్సరాల్లో 99 శాతం ఎన్నికల హామీలను అమలు చేసి 87 శాతం ప్రజలకు సంక్షేమ పథకాలను అందించామన్నారు. మండలంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో రూ.268 కోట్ల అభివృద్ధి ఫలాలను అందించామన్నారు. సామాజిక బస్సు యాత్ర, ఆంధ్రప్రదేశ్‌కు జగనన్నే ఎందుకు కావాలి కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. అవినీతి కేసులో అరెస్టయిన చంద్రబాబును ప్రజలు పట్టించుకోవడం లేదన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ప్రజలను పట్టించుకోవడం లేదన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పెద్దన్న, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, సహకార సంఘ అధ్యక్షుడు శివలింగప్ప, సర్పంచ్‌లు రామిరెడ్డి, ప్రకాశ్‌రెడ్డి, రమేష్, పురుషోత్తం, ఎండీ పెద్దన్న, ఎంపీటీసీ ప్రసాద్, పార్టీ మండల ఉపాధ్యక్షులు కరుణాకర్, దేవనాథ్ రెడ్డి, నాయకులు త్రిలోక్‌రెడ్డి, పాటిల్ నాగిరెడ్డి, వేణుగోపాల్, కేశవరెడ్డి, అశోక్, శ్రీనివాసరెడ్డి, మారుతిరెడ్డి, తిమ్మారెడ్డి, శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కూడేరు: హాజరైన నాయకులు, కార్యకర్తలు

అనుబంధ విభాగాల అధ్యక్షుల నియామకం

ఉరవకొండ: వైఎస్సార్‌సీపీ అనుబంధ సంఘాలకు సంబంధించి పట్టణ సేవాదళ్ అధ్యక్షుడిగా 15వ వార్డు సభ్యుడు వశికేరి మల్లికార్జున, యువజన విభాగం అధ్యక్షుడిగా సింగాడి ధనరాజ్‌ను నియమిస్తూ మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. నూతన అధ్యక్షులు మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా సైనికుల్లా పనిచేస్తామన్నారు. అనుబంధ సంఘాల అధ్యక్షులుగా నియమించిన విశ్వతోపాటు, జోనల్ చైర్మన్ ప్రణయ్‌రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

కూడేరు: వైఎస్సార్ సీపీ అనుబంధ మండల కమిటీ అధ్యక్షులను మంగళవారం ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి ప్రకటించారు. అందులో బీసీ సెల్ విభాగం మండల అధ్యక్షుడిగా పి.నాగిరెడ్డిపల్లి సుబ్బయ్య, సాంస్కృతిక విభాగం అధ్యక్షుడిగా మరుట్ల–1 శంకరయ్య, ఐటీ విభాగం అధ్యక్షుడిగా రామచంద్రాపురం సాయి కిరణ్‌రెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలుగా మరుట్ల–2 హేమలత, మైనార్టీ సెల్ విభాగం అధ్యక్షుడిగా కూడేరు సర్దార్ వలి, పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షుడిగా పి.నారాయణపురం హనుమంతరెడ్డి నియమితులయ్యారు. రైతు విభాగం అధ్యక్షుడిగా మరుట్ల–2 నీలకంఠరెడ్డి, ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షుడిగా కమ్మూరు సంగప్ప, ఎస్టీ సెల్ విభాగం అధ్యక్షుడిగా కూడేరు శంకర్ నాయక్, వాణిజ్య విభాగం అధ్యక్షుడిగా ముద్దలాపురం బీమిరెడ్డి, వికలాంగుల విభాగం అధ్యక్షుడిగా బాల స్వామి రెడ్డి, చేనేత విభాగం అధ్యక్షుడిగా పల్లె నారాయణ స్వామి, యూత్ అధ్యక్షుడిగా చంద్రశేఖర్, సేవాదళ్ అధ్యక్షుడిగా వెంకటేష్, వైఎస్సార్ టీయూసీ అధ్యక్షుడిగా రాకెట్ల ఎర్రిస్వామిని ప్రకటించారు.

బెళుగుప్ప: మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన వైఎస్సార్‌సీపీ విస్తృతస్థాయి సమావేశంలో పార్టీ అనుభంద విభాగాల కమిటీలను మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి ప్రకటించారు. పార్టీ మండల బీసీ సెల్ అధ్యక్షుడిగా కాలువపల్లి వెంకటేశులు, కల్చరల్ విభాగం అధ్యక్షుడిగా నక్కలపల్లి భాస్కర్‌రెడ్డి, ఐటీ విభాగం అధ్యక్షుడిగా కాలువపల్లి అచ్యుత్‌రెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలిగా రామసాగరం దేవి, మైనార్టీ విభాగం అధ్యక్షుడిగా గంగవరం నూర్ మహమ్మద్, పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడిగా గుండ్లపల్లి పురుషోత్తం నియమితులయ్యారు. పార్టీ ప్రచార విభాగం అధ్యక్షుడిగా బెళుగుప్ప పాటిల్ ఈశ్వర్‌రెడ్డి, రైతు విభాగం మండల అధ్యక్షుడిగా నక్కలపల్లి ముత్యాలరెడ్డి, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడిగా రమనేపల్లి వీరాంజనేయులు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడిగా బెళుగుప్ప తండా తిప్పేస్వామి నాయక్, వాణిజ్య విభాగం మండల అధ్యక్షుడిగా తగ్గుపర్తి నారా హరిప్రసాద్, యువజన విభాగం అధ్యక్షుడిగా నరసాపురం సురేష్, సేవాదల్ విభాగం మండల అధ్యక్షుడిగా బెళుగుప్ప తిమ్మారెడ్డి, ట్రేడ్ యూనియన్ మండల అధ్యక్షుడిగా పాతన్నను ప్రకటించారు.

అన్నపూర్ణేశ్వరీ నమోనమః



కళ్యాణదుర్గం: అలంకరణలో అమ్మవారు



ఉరవకొండ: జగదీశ్వరీ అమ్మవారు



రాయదుర్గం టౌన్: వాసవీమాత

సాక్షి నెట్‌వర్క్: దసరా శరన్నవరాత్రులలో భాగంగా మంగళవారం అమ్మవారు అన్నపూర్ణాదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. ఆలయాలకు భక్తులు పెద్ద సంఖ్యలో వెళ్లి అమ్మవారికి పూజలు నిర్వహించి మొక్కుబడులను తీర్చుకున్నారు. రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.